

## ఆ ఊరికి.. మట్టి రోడ్డే దిక్కు

- ఏళ్లుగా ఎదురుచూపులే..
రహదారి నిర్మాణం ఎప్పుడో?
- వర్షం వస్తే బురదమయం..
రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

2

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 27 సెప్టెంబర్ 2026 పేజీలు:16



# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పాలన..

## రేవంత్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయానికి పెద్దపీట!



- కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు
- వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు




**తుంగతుర్తి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు.

మిగతా 2 లో



ఐకేపీ ఏపీఎం, సీసీ ఏకపక్ష నిర్ణయాలపై

# మహిళా సంఘాల ఆగ్రహం!

- కోరం లేకుండానే కొత్త సంఘబంధం ఎంపిక చేశారంటూ ఆరోపణలు..
- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్

**తుంగతుర్తి (ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఐకేపీ పరిధిలో సంఘబంధం ఎంపిక వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఐకేపీ ఏపీఎం, సీసీ ఏకపక్షంగా వ్యవహరించి, నిబంధనలకు విరుద్ధంగా కొత్త సంఘబంధం సభ్యులను ఎంపిక చేశారని గ్రామంలోని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపించారు.

మిగతా 2 లో

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పాలన..

## రేవంత్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయానికి పెద్దపీట!

మొదటిపేజీ తరువాయి

శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...దొరల పెత్తనం, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయకమని అన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాల్లోని సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవ స్ఫూర్తితో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పేదలు, మహిళలు, బీసీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజా పాలన లక్ష్యాలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఐలమ్మ పోరాటాన్ని సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా గుర్తుచేసింది.ఐలమ్మ జయంతి జరుపుకోవడం మాత్రమే కాకుండా.. ఆమె ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే నిజమైన



నివాళి అని కాంగ్రెస్ అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం, సమాన అవకాశాలు, ఆత్మగౌరవం కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న గ్రంథాలయ చైర్మన్ గంగరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మారగాని వెంకటయ్య, నాయకులు పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, కొండ రాజు, పెండెం రామ్మూర్తి, పెద్ద బోయిన అజయ్, పొన్నాల సృజన్ కుమార్, తప్పట్ల శంకర్,కొండ పరశురాం, గుండగాని మహేందర్, ముత్యాల వెంకటేశ్వర్లు, జలంధర్, కూరపాటి వెంకటేష్, భాష బోయిన వెంకన్న వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**వలిగొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండల కేంద్రంలో శనివారం వీర వనిత చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భముగా ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యమకారుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ ఐలమ్మ బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం స్ఫూర్తిని చెప్పుకొని ఆమె ఆశయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిసే రవి,ఎలిమినేటి సత్యనారాయణ, పోలేపాక జానకిరాములు, మైసొల్ల ప్రవీణ్, మైసొల్ల మాథ్యుగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ ఏపీఎం, సీసీ ఏకపక్ష నిర్ణయాలపై మహిళా సంఘాల ఆగ్రహం!

మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. గానుగుబండ గ్రామంలో మొత్తం 37 సంఘబంధాలు ఉన్నాయని మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు. గత 11-03-2026న గ్రామ సంఘబంధాన్ని ఎంపిక చేశామని, దాని కాలపరిమితి కేవలం ఆరు నెలలు మాత్రమే పూర్తయిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న సంఘబంధం సభ్యులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఏపీఎం యాదమ్మ, సీసీ రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సంఘం సమావేశం ఏర్పాటు చేసి కొత్త సభ్యుల ఎంపిక చేపట్టారని ఆరోపించారు.



### 2/3 మెజార్టీ లేకుండానే ఎంపిక ఎలా?

సాధారణ సమావేశంగా పేర్కొంటూ అదే రోజు ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించి, కొంతమంది మహిళా సంఘాల సభ్యుల పేర్లు మాత్రమే నమోదు చేసుకుని కొత్త సభ్యులను ఎంపిక చేశారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సమావేశానికి హాజరైన వారిలో కొందరు సంఘాల్లో సభ్యులుగా లేని వారి పేర్లను కూడా నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.సంఘబంధం సభ్యుల ఎంపికకు అవసరమైన 2/3 మెజార్టీ లేకుండానే నిర్ణయం తీసుకున్నారని, తగిన కోరం కూడా లేకపోయినప్పటికీ ఎంపిక ప్రక్రియను కొనసాగించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఏపీఎంను ప్రశ్నించగా, “నా ఇష్టం.. మెజార్టీతో నాకు సంబంధం లేదు” అన్నట్లుగా మాట్లాడారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. అధికారులే నిబంధనలను పాటించాల్సిన పరిస్థితిలో, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

సంఘబంధం ఎంపిక ప్రక్రియలో జరిగినట్లు చెబుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గ్రామంలోని అన్ని మహిళా సంఘాల సమక్షంలో, నిబంధనల ప్రకారం, పూర్తి కోరం మరియు అవసరమైన మెజార్టీతో కొత్త సంఘబంధం సభ్యులను ఎంపిక చేయాలని కోరారు.అధికారులపై వచ్చిన ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది పూర్తిస్థాయి విచారణలో తేల్చాలని, అప్పటివరకు వివాదాస్పదంగా మారిన ఎంపిక ప్రక్రియను పునఃపరిశీలించాలని మహిళా సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మహిళా సంఘాల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య పద్ధతులు, నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని వారు స్పష్టం చేశారు.

# ఆ ఊరికి.. మట్టి రోడ్డే దిక్కు



మొదటిపేజీ తరువాయి

**చింతలపాలెం, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

పై ఫోటోలో ఉన్న మట్టి రోడ్డు వ్యవసాయ క్షేత్రం కి వెళ్లే దారి అనుకుంటే మీరు పొరబడినట్లే, అది ఒక ఊరికి వెళ్లే దారి.. చింతలపాలెం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తగూడెం తండా కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. 2016లోనే తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించినప్పటికీ.. సుమారు 700 మంది జనాభా ఉన్న ఈ గ్రామానికి నేటికీ పక్కా రహదారి లేకపోవడం పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వ్యవసాయ పొలాలకు వెళ్లే డొంకను తలపిస్తోంది. రోడ్డంతా రాళ్లు, గుంతలతో నిండి ఉండటంతో ముఖ్యంగా వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరి ఈ మట్టి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాలపాలవుతుండగా, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ ఊరికి పక్కా బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ గతంలో అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగి వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి కీలకమైన రహదారి నిర్మాణాన్ని అధికారులు విస్మరించడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే కొత్తగూడెం కు పక్కా రహదారి (బీటీ లేదా సీసీ రోడ్డు) నిర్మించి, తమ కష్టాలు తీర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**తుంగతుర్తి, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**
భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి, కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట దళం లో చేరి భీమిరెడ్డి నాయకత్వం లో పోరాడిన వీరవనిత అవిలమ్మ అని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... వీసునూరు దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరించిన మహిళా పోరాట స్ఫూర్తిదాత అవిలమ్మ అని అన్నారు. నేటి మహిళా సమాజానికి స్ఫూర్తి దాత త్యాగమూర్తి చాకలి అవిలమ్మ అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు తునికి సాయిలు,మట్టిపెల్లి వెంకట్,గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల వీరయ్య, బొంకూరి సాయి తదితరులు పాల్గొన్నారు.



## మంతపురిలో సోషల్ ఆడిట్

**ఆలేరు సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 16వ సామాజిక తనిఖీలు భాగంగా 2025- 2026 సంవత్సరానికి గాను 40 రకాల పనులు చేశారు. 21,35,00 04 ఉపాధికి వేతనాలు చెల్లించారు. మూడు రకాల పంచాయతీ పనులకు గాను 14,00,702 చెల్లించారు.సోషల్ ఆడిట్ గ్రామసభ గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంతమందికి పెన్షన్స్ వస్తుంది అనే అంశంపై సామాజిక తనికి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంతూరి స్వామి, టెక్నికల్ రామాచారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# గుడిపల్లి మండల సర్వసభ్య సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత:

## - ప్రతిపక్ష సర్పంచులపై అధికారుల వివక్షకు నిరసనగా నేలపై కూర్చుని వినూత్న నిరసన





**గుడిపల్లి, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) :**
గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ అధికారి రామావత్ దస్రు అధ్యక్షతన ఈరోజు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తీవ్ర ఉద్రిక్తత, వాడివేడి చర్చల మధ్య సాగింది. అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచుల పట్ల అధికారులు అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి, వివక్షకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సమావేశంలోనే నేలపై కూర్చుని అధికారులకు దండాలు పెడుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.

**అధికార పార్టీకి ఒక న్యాయం.. మాకొక న్యాయమా?:**
గుడిపల్లి సర్పంచ్ కున్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలకమర్రి సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేము ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచులం కావడంతో అధికారులు మా గ్రామాల్లోని సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. గత రెండు సమావేశాల్లోనూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన లేదు. అదే అధికార పార్టీకి చెందిన సర్పంచులు చెబితే మాత్రం పనులు వెంటనే జరిగిపోతున్నాయి. మాపై ఈ వివక్ష ఎందుకు? అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు తమ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పట్టించుకోవడం లేదని, కనీసం ఆయా గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని సర్పంచులు ఆరోపించారు.

**మహిళా ప్రజాప్రతినిధికి దక్కని గౌరవం.. సభ ఉల్లంఘన:**
ఒక మహిళా సభ్యురాలైన చిలకమర్రి సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డితో పాటు మరో సర్పంచ్ నేలపై కూర్చుని నిరసన తెలుపుతున్నప్పటికీ, అధికారులు కనీసం మానవత్వం కూడా చూపకపోవడం గమనార్హం. మీ సమస్యలను పరిష్కరిస్తాం, దయచేసి లేచి మీ సీట్లలో కూర్చోండి అని కనీస మర్యాదపూర్వక మాట కూడా అనకుండానే అధికారులు అజెండా ప్రకారం సమావేశాన్ని ప్రారంభించారు. ఒక మహిళా ప్రజాప్రతినిధి పట్ల అధికారులు చూపిన ఈ అగౌరవం సభను ఉల్లంఘించడమేనని స్థానిక నాయకులు మండిపడుతున్నారు.

**జిల్లా అధికారుల జోక్యానికి డిమాండ్:**
మండల అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి, ప్రతిపక్ష గ్రామాల్లోని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సర్పంచులు ఆరోపించారు. ఈ తీవ్ర వివక్షా పూరితమైన ఉదంతంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి తమ గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను, ప్రజా సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గాయపడిన రమావత్ అశోక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి) :**
చందంపేట మండల పరిధిలోని మనవత్ తండాలో ఇటీవల గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన రమావత్ అశోక్‌ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శనివారం పరామర్శించారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆరుద్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అశోక్‌ను ఆయన స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి అశోక్ ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితునికి ఎలాంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని కోరారు. అశోక్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బొగరాల గణేష్‌లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# చిన్నారి అనూష అకాల మరణం అత్యంత విచారకరం: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్

## - బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన కిషన్ నాయక్

## - అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా



**దేవరకొండ, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ మండలం, గన్యానాయక్ తండ గ్రామ పంచాయతీ (సీతారాం తండ)కి చెందిన నేనావత్ కృష్ణ కుమార్తె, చిన్నారి అనూష అనారోగ్యంతో అకాల మరణం చెందడం అత్యంత విచారకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే నేనావత్ కిషన్ నాయక్ బాధిత కుటుంబాన్ని నేరుగా కలిసి పరామర్శించారు. చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, ఎన్. రవి నాయక్, నేనావత్ రమేష్ నాయక్, నేనావత్ గణేష్ నాయక్, రాజు నాయక్, సీతారాం, వినోద్, శ్రీకాంత్ మరియు స్థానిక తండ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రత్యేక ప్రతిభావంతులకు న్యాయ అండ కలెక్టరేట్‌లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

## - ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

శారీరక, మానసిక వైకల్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రత్యేక ప్రతిభావంతులకు చట్టపరమైన రక్షణ, ఉచిత న్యాయ సేవలు అందించేందుకు సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సంక్షేమ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ (న్యాయ సహాయ కేంద్రం)ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, స్కీమ్2024 నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి భవ్య కోవిలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న దివ్యాంగులు,





మానసిక వైకల్యాలతో బాధపడుతున్న వారికి న్యాయపరమైన అండగా లీగల్ ఎయిడ్ క్లినిక్ నిలుస్తుందన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడంతో పాటు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్‌లోనే దివ్యాంగుల కోసం ప్రత్యేక న్యాయ సహాయ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు బాధితులు సంకోచించకుండా క్లినిక్‌ను సంప్రదించి సేవలను పొందాలని సూచించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా అందించే సేవలపై దివ్యాంగులతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. హాసన్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్యానెల్ న్యాయవాది దావుల చిన్న వీరప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ జయ, న్యాయ, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరి విత్తనోత్పత్తిలో మెళకువలపై రైతులకు అవగాహన







**ఆలేరు సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతు విజ్ఞాన కేంద్రం-భువనగిరి కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత మరియు కంపసాగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం, సోమేశ్వర రైతు సంఘం సహకారంతో నాబార్డ్ ప్రాజెక్టు- 2026 లో భాగంగా వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెళకువలు, నాణ్యమైన విత్తనోత్పత్తి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వరిలో విత్తనోత్పత్తికి అనువైన రకాల ఎంపిక, నాణ్యమైన విత్తన వినియోగం, విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన మెలకువలు, పంటలో కల్తీ నివారణ, విత్తన ధృవీకరణ ప్రక్రియ మరియు నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు.విత్తనోత్పత్తిలో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాన్ని ఉత్పత్తి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో రైతులు విత్తనోత్పత్తికి సంబంధించిన పలు అంశాలపై శాస్త్రవేత్తలను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడిఏ నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు భార్గవి ,శివకుమార్, సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వీర మల్లయ్య , పిఏసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రమేష్, రైతులు, రైతు సంఘం ప్రతినిధులు మరియు పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

## - ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

## - ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షనే ఏఐఎస్ఎఫ్ ధ్యేయం

## - తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక వసతులు ఫీజులు స్కాలర్షిప్లు హాస్టల్ సౌకర్యాలు నిరుద్యోగం వంటి అంశాలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ భువనగిరి జిల్లా నాలుగవ మహాసభలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ స్వతంత్రానికి ముందు నుంచి విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన ఉద్యమాలు విద్యార్థుల హక్కుల సాధనలో సంఘం పోషించిన పాత్రను ఆయన ప్రస్తావించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి సమస్యలే కాకుండా సామాజిక సమస్యలపై సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోరాడుతుందని అన్నారు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో కూడా ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటుందని తెలియజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటు కోసం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య




అందే వరకు ఏఐఎస్ఎఫ్ గా పోరాటాలు కొనసాగిస్తుందని అందులో పని చేసిన వారు నేడు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని విద్యార్థి సంఘానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నదని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, మండల కార్యదర్శి కనకయ్య, నాయకులు ప్రవీణ్, రవి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అభిలాష్ ఉప్పల శాంతి కుమార్, రాష్ట్ర నాయకులు కందుల మధు, జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక లోకేష్, జిల్లా నాయకులు నవీన్ జిట్టా గౌతం, జాను మహావీర్ మచ్చగిరి శ్రీకాంత్ ముఖేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందనపల్లిలో పోషకాల వారోత్సవాలు

**ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపలి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషకాల వారోత్సవాలను అంగన్వాడి టీచర్ రాజమణి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు గర్భిణీ స్త్రీలు మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టిన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమర్తి రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ శశిరేఖ, ఆశా వర్కర్ లక్ష్మి, గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఉచిత కాలేజ్ బ్యాగుల పంపిణీ

## - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కాలేజ్ బ్యాగుల పంపిణీ

**ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సురేంద్రపురి సంస్థకు చెందిన వారు తమ కుమారుని జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా చదువుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి సురేంద్ర పురి సంస్థ అందిస్తున్న సహకారాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జూకంటి వెంకటేశ్వర్లు అభినందించారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలగాని పరుశురాముడు, పి. రాములు, మహమ్మద్ అబ్బాస్, సిద్దంకి జితేందర్ రెడ్డి, అందం మధు, గోగు శ్రీశైలం, రేగొండ భాస్కర్, దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మోట కొండూరులో రక్తదాన శిబిరం ఏర్పాటు

ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాలుగా ప్రభుత్వ అధినేతగా 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా విజయవంతం గా పరిపాలన సాగిస్తున్న సందర్భంలో శనివారం భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ ఆధ్వర్యంలో సేవా సంకల్పు అభియాన్ కార్యక్రమంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, బిజెపి మండల అధ్యక్షులు ఎల్లంలా శ్రీధర్ రెడ్డి, ఆర్ ఐ రామారావు, పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

## - మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్

హాలియా,సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)

చాకలి ఐలమ్మ పోరాట పటిమ స్ఫూర్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం,ఆత్మగౌరవం, సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహోన్నత మహిళ చాకలి ఐలమ్మ అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సమానత్వం ఆత్మ గౌరవం సామాజిక న్యాయం కోసం చాకలి ఐలమ్మ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల ఏసురాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయానికి రోజుకు 18గంటల నాణ్యమైన విద్యుత్ అందజేయాలి

## - ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## - చింతపల్లి బయన్న సిపిఐ ( ఎం)మండల కార్యదర్శి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రోజుకు కనీసం 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నార్కెట్ పల్లి లో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చేది కాదన్నారు.వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు నింపి పిల్ల కాలువల ద్వారా వ్యవసాయానికి నీళ్లు విడుదల చేయాలని అన్నారు పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

**రైతుల డిమాండ్లు:**

1. వ్యవసాయానికి రోజుకు కనీసం 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి.
2. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు లేకుండా నిరంతర సరఫరా చేయాలి.
3. కాలిపోయిన, ఎండిపోయిన పంటలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలి.



4. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటిని అందుబాటులో ఉంచి సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.
5. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయాలి.
6. విద్యుత్ కోతల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం ప్యాకేజీ ప్రకటించాలి.
7. వ్యవసాయ విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
8. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ నీటి వనరులు, సాగునీటి ప్రణాళిక అమలు చేయాలి.
9. రైతులకు విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, మండల కమిటీ సభ్యులు దండురవి, ఆమనగంటి ఐలయ్య, సోమనబోయిన సైదులు, మిర్యాల రాములు, దండు నాగరాజు, అరుణ జ్యోతి,నర్సింహ, సైదులు, శ్రీను రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి

ఆలేరు సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ యొక్క చరిత్ర చాలా గొప్పదని ధైర్య సాహసాలు గొప్పవని తాను వీరచిత పోరాటం చేసి తన పండించినటువంటి పంటను ఆనాటి దొరలను ఎదిరించి గోడలను బద్దలు కొట్టిన ఇసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధైర్య శైలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ నీరజ సిద్దులు, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఆలేటి అనిల్, ఎగిడి రవి, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధైర్య శైలి ఐలమ్మ

ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

ఇసులూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధైర్యశాలి చాకలి ఐలమ్మని శ్రీ బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షులు మామిడాల బాల మల్లేశం, గ్రామ సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ముందుగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మోత్కూరి ఐలయ్య, మామిడాల సోమయ్య, రాములు, మాజీ అధ్యక్షులు మామిడాల నర్సింలు, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, సంఘం కమిటీ సభ్యులు మామిడాల భానుచందర్, అంజయ్య బాబు సాగర్ సోమరాజు బాలరాజు శంకర్ భాస్కర్ అశోక్ వార్డు సభ్యులు మల్లేష్ సంతోష్ రమేష్ సత్తయ్య పిఎసిఎస్ డైరెక్టర్ చాదరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# భావి భారత పౌరులను తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులే .!

## - మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

**హాలియా,సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)**

రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులేనని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు.భారత మాజీ రాష్ట్రపతి,ఆచార్య డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మండల విద్యాధికారి రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని తెలిపారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన, గుణాత్మక మైన విద్యను అందిస్తూ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు.



అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎండి.మాజీద్,ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రకాష్,కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకన్న,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,సీఆర్పీలు, ఎంఆర్సీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుని,చట్టాలను గౌరవించా లని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ సూచించారు.శని వారం సూర్యాపేట జిల్లా గరిడేప ల్లి మండలం వెల్దండ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతి థిగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ బాల్య వివాహా లు,కార్మిక చట్టాలు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు.పెరుగుతున్న సాంకే తి కతను చెడు మార్గాలకు కాకుండా మంచి కోసం,సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవా లని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య,ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్,అడ్వకేట్ చెన్నగాని మహేష్,మలిదశ ఉద్యమకారుల జెఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు,జడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు కనకయ్య,హుజూర్నగర్ కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్,లీగల్ సర్వీస్ అధికారులు,కోర్టు సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## టి యు డబ్ల్యూజె (ఐజెయు) నాయకులు

**చండూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):-**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజె -ఐజెయు) మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చండూర్ మండల అధ్యక్షులుగా కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి టి యు డబ్ల్యూజె - ఐజెయు నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాటల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎజాస్, నటవ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి




యూనియన్ తరఫున ఐక్యంగా పనిచేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ, మాదగోని శ్రీనివాస్, బొల్లం పరమేష్, గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి, అబ్బురబోయిన రవి పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వసతిగృహంలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

**గరిడేపల్లి,సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని గడ్డిపల్లి ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలోని పరిసరాలతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్యూరిఫైయర్‌ను త్వరగా మరమ్మతు చేయించేలా చర్యలు తీసు కోవాలని ఎంఈఓ సూచించారు.బాగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు.హాస్టల్ వార్డెన్ వరప్రసాద్,సిఆర్పి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్యేక కోతుల పట్టివేత

**ఆలేరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు మరియు నివాస ప్రాంతాల్లో కోతుల సంచారం అధికమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా కోతుల పట్టివేత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇప్పటివరకు 350కు పైగా కోతులను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, జట్టు నీరజ సిద్ధులు, జూకంటి సంపత్, ప్రముఖులు మల్లెల శ్రీకాంత్, వానరాశి మార్కు తదితరులు ఉన్నారు

# GO 25పై ఉపాధ్యాయుల గర్జన

## "ఇక పని భారం మోయలేం.. బోధనకే సమయం ఇవ్వాలి"

## అనంతగిరిలో టీ బ్రేక్ సమయంలో SGT\ నిరసన GO 25ను వెంటనే సవరించాలని డిమాండ్

**అనంతగిరి(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26**

SGT ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలి.. GO నెం.25ను తక్షణమే సవరించాలి.. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను విముక్తి చేయాలి! అంటూ అనంతగిరి మండల ఉపాధ్యాయులు ప్రభుత్వానికి గట్టిగా డిమాండ్ చేశారు.మధ్యాహ్నం టీ బ్రేక్ సమయంలో ా+ు ఉపాధ్యాయులు నిరసనకు దిగారు. బోధన చేయాల్సిన ఉపాధ్యాయులను అదనపు బాధ్యతలు, బోధనేతర పనులతో ఒత్తిడికి గురిచేయడం వల్ల విద్యార్థుల బోధనపై ప్రభావం పడుతోందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

**"తరగతికి ఒక టీచర్.. ఇదే మా డిమాండ్"**

ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల అవసరాలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించకుండా ఉన్న సిబ్బందిపైనే అదనపు భారం మోపడం సరికాదని అన్నారు.

**తనిఖీలు.. ప్రశ్నల వర్షం.. ఇంకెంత ఒత్తిడి?**

నిత్యం తనిఖీలు, అధికారుల ప్రశ్నలు, వివిధ రకాల పర్యవేక్షణలతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోందని సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పనితీరును మెరుగు పరచాలంటే ముందుగా వారికి బోధనకు అవసరమైన సమయం, ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరారు.

**"బోధనేతర పనులు వెంటనే తొలగించాలి"**

ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు విద్యాబోధన చేయడమేనని పేర్కొంటూ, బోధనేతర పనుల భారాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. +ూ నెం.25ను ప్రభుత్వం వెంటనే పునఃసమీక్షించి, ా+ుల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

25 సవరించాలి.. ా+ుల పని ఒత్తిడి తగ్గించాలి.. ఉపాధ్యాయుల



హక్కులను పరిరక్షించాలి" అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ాుఖ జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు, ా=ుఖ అనంతగిరి మండల అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రామినేని సతీష్, ఖుఖీ ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, మేకల చంద్రశేఖర్, నాగేందర్ రెడ్డి, రంగయ్య, మల్లేపల్లి శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం కృషి చేయాలి

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమాజంలో సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం,ఆత్మగౌరవం, తెగువ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రజక సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు బాసాని గిరి, ఖమ్మంపాటి సైదులు, సలికలపురం యాదగిరి, ఎర్రబెల్లి దుర్గయ్య, నాగభూషణం నాగరాజు, నేరెళ్ల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.





# పొద్దుతిరుగుడు నాయకులు... సుద్దులు మానండి...!

### - బినామీల చిట్టా బయటపడిందనే కాంగ్రెస్ ప్రభుత్వం,

### - ఎమ్మెల్యే పై బురదజల్లుతున్నారు

### - బి ఆర్ ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**దామరచర్ల, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):**

పొద్దుతిరుగుడు పువ్వుల్లా ఏ పార్టీ అధికారంలో ఉంటే అటు మారే నాయకులు సుద్దులు మానుకోవాలని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, నాయకుల అక్రమాలు, బినామీల చిట్టాను ఆధారాలతో సహా బయటపెట్టినందుకే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పై లేనిపోని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.దామరచర్ల మండలంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ నేతల వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు తన హయాంలో సొంత బినామీలతో వేల కోట్ల రూపాయలకాంట్రాక్టులు చేయించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గత 9 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో దామరచర్ల మండలంలో బి ఆర్ ఎస్ నాయకులు విచ్చలవిడిగా అక్రమాలు,అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు.బారాస నేతల బినామీలు, వారి అవినీతి చిట్టాను ఆధారాలతో సహా కాంగ్రెస్ నేతలు రట్టు చేయడంతో, తట్టుకోలేకనే దృష్టి మళ్లించేందుకు రోజుకో ప్రెస్ మీట్ పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రస్తుత ఎమ్మెల్యే పై బురదజల్లుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పై అబద్ధాలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని, బి ఆర్ ఎస్ నాయకులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని తీవ్రంగా హెచ్చరించారు.ఎమ్మెల్యే స్థానికతపై మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ నాయకులకు లేదన్నారు. ఆయన పెంచికల్ దిన్నె గ్రామంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివారని, ఆయన స్థానికుడు కాదని నిరూపిస్తే తామందరం శాశ్వతంగారాజకీయాల నుంచితప్పుకుంటామని సవాల్



విసిరారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చొరవతోనే పవర్ ప్లాంట్ ద్వారా స్థానిక గిరిజనులకు 350 నుంచి 400 వరకు ఉద్యోగాలు కల్పించామని, గతంలో బి ఆర్ ఎస్ తీసుకొచ్చిన కాంట్రాక్టర్లే ఇప్పటికి అక్కడ ఉన్నారని స్పష్టం చేశారు. తమ పక్క పొలం గిరిజన రైతుకు పరిహారం ఇప్పించలేని మండల నాయకుడు ఒకరు ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై అవాకులు చేవాకులు పేలటం విడ్డూరంగా ఉందన్నారు. పిల్లికి బిచ్చంపెట్టని దామరచర్ల బీఆర్ఎస్ నాయకులు ప్రజా సంక్షేమం కోసం కోట్ల రూపాయలు తన సొంత నిధులు ఖర్చు పెడుతున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే పై నోరు జారితే ఊరుకోబోమంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొర్ర నాగు నాయక్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజ్జం సాయి, పలు గ్రామాల సర్పంచులు సిద్దు నాయక్, సైదా నాయక్, శ్రావణి నాగు నాయక్, సీనియర్ నాయకులు చల్లా అంజిరెడ్డి, బంటు కిరణ్, గాజుల శ్రీనివాస్, గాలం వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలం వేణు, శివ చరణ్, కిషన్ నాయక్, కోటిరెడ్డి, సందీప్, క్రాంతి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**దేవరకొండ, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) :**

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ రోజు ఉదయం 11 గంటలకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి, గౌరవాధ్యక్షులు కే. పంతులాల్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యులు, విద్యార్థులు, క్రీడాకారులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు మాట్లాడుతూ... సెప్టెంబరు 26, 1895 న వరంగల్ జిల్లా (ప్రస్తుత జనగామ జిల్లా) లోని కిష్టాపురంలో జన్మించిన చాకలి ఐలమ్మ, నాటి భూస్వాములు, రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించిన గొప్ప ప్రజాస్వామిక పోరాట యోధురాలని కొనియాడారు. భుక్తి కోసం, భూమి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. చట్టాలు, న్యాయస్థానాల ద్వారా పోరాడి గెలిచి



తన ఆత్మగౌరవాన్ని చాటుకున్న మహిళా ధీశాలి అని, దేశం కోసం పోరాడిన ఇలాంటి వీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్, డీవస్ ఎ డాన్స్ మాస్టర్ క్రాంతి, పి శ్రీనివాస్, వలమల్ల ఆంజనేయులు, జె చంద్రయ్య (పిడి), ఇద్దయ్య, రాజేష్, రఘు, వెంకటేష్, సోమన్న, రాము, రాజులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో చింతల బస్తి సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అన్నదానం భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమంలో ఒకటిగా గా భావిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వం సేవ భావం సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జూకంటి సంపత్, ముదిగొండ శ్రీకాంత్, లోకేష్, సాయినాథ్, రాజశేఖర్, భాస్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పహాడ్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

పెన్ పహాడ్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, విద్యా ప్రమాణాల పెంపునకు, పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జాబితా (2026-27) శనివారం అధికారికంగా విడుదలైంది. మండల విద్యాశాఖ అధికారి ఈ జాబితాను ధృవీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు మండల వ్యాప్తంగా మొత్తం 22 మంది ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది ఎంపికయ్యారు.

ఎంపికైన వారి వివరాలు:1. సిహెచ్. అంజయ్య - గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ( జడ్.పి.హెచ్.ఎస్ గాజులమల్కాపురం)2. ఎస్కే. రఫియా - స్కూల్ అసిస్టెంట్ గణితం ( జెడ్ పి హెచ్ ఎస్ పెన్ పహాడ్)3. జె. రాధ - స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ ( జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం - చీ) 4. ఎ. సురేందర్ రెడ్డి - స్కూల్ అసిస్టెంట్ గణితం ( జడ్.పి.హెచ్.ఎస్ భక్తలాపురం)
5. ఎన్. సంధ్యా రాణి - స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ( జడ్.పి.హెచ్.ఎస్ చీదెళ్ళ)6. ఎమ్. సునీత - స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ( జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం - చీ)
7. కె. సంపత్ - పీజీటీ ఎకనామిక్స్ ( టీజీ ఎం ఎస్ అనాజీపురం)
8. ఎస్. అనిత - టీజీటీ ఫిజికల్ సైన్స్ ( గురుకుల సింగిరెడ్డిపాలెం)
9. పి. మానెమ్మ - సీఆర్‌టీ ( కేజీబీవీ పెన్ పహాడ్)
10. ఎస్. కృష్ణమూర్తి - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ నాగులపహాడ్)
11. డి. గిరిజ - ఎస్జీటీ ( పీపీపీఎస్ సీతారాంపురం)
12. ఎస్. లింగయ్య - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అనాజీపురం)
13. ఎస్. నరేష్ - ఎస్జీటీ ఎంపీపీ ఎస్ మేగ్యా తండా
14. జి. వెంకటేశ్వర్లు - ఎస్జీటీ ( ఎంపీ యుపిఎస్ పొట్లపహాడ్)
15. పి. నవీన్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అన్నారం - చీ, ఎస్సీ కాలనీ)
16. ఎ. సరిత - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ చీదెళ్ళ)
17. జి. శ్రీకాంత్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ చిన్నసీతారాం తండా)
18. వి. పద్మ - ఎస్జీటీ ( పి పి ఎస్ మహమ్మదాపురం)
19. వి. జాకబ్ - ఎస్జీటీ ( యు పి ఎస్ చెట్లముకుందాపురం)
20. ఎస్. మహేష్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ సింగిరెడ్డిపాలెం)




21. బి. విజయ్ కుమార్ - ఎస్జీటీ ( ఎంపీపీ ఎస్ అనంతారం)
22. ఎమ్డి. ఖాజా వహీదుద్దీన్ - సీఆర్‌పీ ( జెడ్ పి హెచ్ ఎస్ గాజులమల్కాపురం కాంప్లెక్స్)

మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి త్వరలోనే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా సన్మానం చేసి, అవార్డులను ప్రధానం చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను పలువురు ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ

**నూతనకల్..సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని తాళ్లసింగారం సోమ్లా తండా టిక్య తండా గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ దీప శంకర్ నాయక్ గ్రామాల నాయకులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మాంద్రలో కనుల విందుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నంతరం అర్చకునికి ఘనంగా సన్మానం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

మాంద్ర గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యం ఘనంగా పూజలు నిర్వహించారు.అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి మణికంఠ చార్యులు గణపతి పూజ కలశ పూజ పుణ్యాహవాచనం నవగ్రహ మండప పూజ గణపతి విగ్రహాన్ని కి నిత్య పూజలు నిర్వహించినందుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 25పై ఉపాధ్యాయుల గర్జన!

## - "ఇక పని భారం మోయలేం.. బోధనకే సమయం ఇవ్వాలి"

## అనంతగిరిలో టీ బ్రేక్ సమయంలో

## ఎస్ జి టిల నిరసన జీవో నెంబర్ 25ను వెంటనే సవరించాలని డిమాండ్

**అనంతగిరి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26**

ఎస్ జి టిఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలి.. జి ఓనెం.25ను తక్షణమే సవరించాలి.. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను విముక్తి చేయాలి! అంటూ అనంతగిరి మండల ఉపాధ్యాయులు ప్రభుత్వానికి గట్టిగా డిమాండ్ చేశారు.మధ్యాహ్నం టీ బ్రేక్ సమయంలో ఎస్ జి టి ఉపాధ్యాయులు నిరసనకు దిగారు. బోధన చేయాల్సిన ఉపాధ్యాయులను అదనపు బాధ్యతలు, బోధనేతర పనులతో ఒత్తిడికి గురిచేయడం వల్ల విద్యార్థుల బోధనపై ప్రభావం పడుతోందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

**"తరగతికి ఒక టీచర్.. ఇదే మా డిమాండ్"**

ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల అవసరాలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించకుండా ఉన్న సిబ్బందిపైనే అదనపు భారం మోపడం సరికాదని అన్నారు.

**తనిఖీలు.. ప్రశ్నల వర్షం.. ఇంకెంత ఒత్తిడి?**

నిత్యం తనిఖీలు, అధికారుల ప్రశ్నలు, వివిధ రకాల పర్యవేక్షణలతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతోందని సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పనితీరును మెరుగుపరచాలంటే ముందుగా వారికి బోధనకు అవసరమైన సమయం, ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరారు.

**"బోధనేతర పనులు వెంటనే తొలగించాలి"**

ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు విద్యాబోధన చేయడమేనని పేర్కొంటూ, బోధనేతర పనుల



భారాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. జీవో నెం.25ను ప్రభుత్వం వెంటనే పునఃసమీక్షించి, ఎస్ జి టి ల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు." జి ఓ 25 సవరించాలి.. ఎస్ జి టీ ల పని ఒత్తిడి తగ్గిరాలి.. ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించాలి" అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు, పి ఆర్ టి యు అనంతగిరి మండల అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రామినేని సతీష్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, మేకల చంద్రశేఖర్, నాగేందర్ రెడ్డి, రంగయ్య, మల్లేపల్లి శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన వేడుకల్లో కాంగ్రెస్ వార్డు మెంబర్‌పై బీఆర్ఎస్ గూండాల దాడి:

# ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్ర ఆగ్రహం

## - రామావత్ సందీప్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

## - బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి: పోలీసులను కోరిన ఎమ్మెల్యే

**చందంపేట, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి) :**

చందంపేట మండలం మానావత్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ రామావత్ సందీప్‌పై గణేష్ నిమర్జన శోభాయాత్ర సందర్భంగా దాడి జరిగిన ఘటనపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆరుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామావత్ సందీప్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ పరామర్శించారు.ఇటీవల జరిగిన గణేష్ నిమర్జన శోభాయాత్ర సందర్భంగా మద్యం మత్తులో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన గూండాలు మూకుమ్మడిగా కలిసి రామావత్ సందీప్‌పై మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ దాడిలో సందీప్ కడుపు భాగంలో మరియు పేగులకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ ఆసుపత్రికి వెళ్లారు. రామావత్ సందీప్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరగాల్సిన సమయంలో ఒక ప్రజాప్రతినిధిపై ఇలా దాడి జరగడం బాధాకరం. రామావత్ సందీప్‌పై దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, నేరం రుజువైన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని పోలీసు శాఖను కోరారు.దాడికి పాల్పడిన



వారెవరైనా చట్టం ముందు సమానమే. బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి. సందీప్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సందీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో బిర్యానీ సెంటర్లు!

## - కొండమల్లేపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు..

## - 70 కిలోల ఆహారం సీజ్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. టీజీ సేఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి పర్యవేక్షణలో నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివశంకర్ రెడ్డి సాగర్ రోడ్డులోని పలు హోటల్లలో తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో హోటళ్లలోని వంటగది, ఆహార తయారీ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు సక్రమంగా పాటించకపోవడం, రిఫ్రిజిరేటర్లలో లేబులింగ్ లేకుండా ఆహార పదార్థాలను నిల్వ చేయడం, రిఫ్రిజిరేటర్లలో ఫంగస్, దుమ్ము పేరుకుపోవడం, వంటగదిలో బొద్దింకలు కనిపించడం వంటి పలు లోపాలను అధికారులు గుర్తించారు.అదేవిధంగా పాడైపోయిన ఆహార పదార్థాలతో పాటు కల్తీగా అనుమానిస్తున్న బిర్యానీ, ఫ్రైడ్ రైస్, సాస్‌లు, సోడాలు, చేపలు,చికన్,రొయ్యలు, అల్లం-వెల్లుల్లి పేస్ట్ తదితర పదార్థాలను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసినట్లు గుర్తించారు.ఆహార పదార్థాల్లో అనుమతులు లేని లేదా హానికరమైన సింథటిక్ రసాయనిక రంగులు, ఇతర నిషేధిత పదార్థాలను కలపడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్ యాజమాన్యాలకు సూచించారు. ఇటువంటి హానికర పదార్థాలను ఆహారంలో వినియోగించడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు, కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ ముప్పు పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఆహారానికి ఆకర్షణీయమైన రంగు, రుచి లేదా నిల్వ కాలం పెంచేందుకు అనుమతులు లేని సింథటిక్ రంగులు, రసాయనిక పదార్థాలు, నిషేధిత పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించ కూడదని హోటల్ యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు చేశారు. అనుమానాస్పద సింథటిక్ రంగుల వినియోగంపై పలు ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. నిబంధనలకు అనుగుణంగా లేని సుమారు 70 కిలోల ఆహార పదార్థాలను సీజ్ చేసి, గ్రామపంచాయతీ ట్రాక్టర్లు, సిబ్బంది సహకారంతో హోటళ్ల నుంచి తరలించి డంపింగ్ యార్డులో పారవేశారు. కల్తీగా అనుమానిస్తున్న బిర్యానీ, ఫ్రైడ్ రైస్ తదితర ఆహార పదార్థాలను ప్రత్యేకంగా సీజ్ చేసి అధికారులు నమోదు చేశారు.తనిఖీల సందర్భంగా జరిగిన వ్యవహారంపై సమగ్ర వివరాలతో ప్రత్యేక నివేదికను అధికారులు సిద్ధం చేసినట్లు తెలిపారు. తనిఖీల సమయంలో అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షుల నుంచి కూడా సంతకాలు తీసుకున్నారు.హోటల్ యాజమాన్యాలకు ఆహార భద్రత, పరిశుభ్రత, ఆహార నిల్వ, రిఫ్రిజిరేటర్ల నిర్వహణ, లేబులింగ్, పురుగుల నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఆహార పదార్థాలను తయారు చేసి వినియోగదారులకు అందించాలని సూచించారు.రెండు హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయాలని సిఫారసు చేశారు. లోపాలను పూర్తిగా సరిదిద్దే వరకు ఆహార కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రయోగశాల నుంచి వచ్చే ఆహార నమూనాల పరీక్షా నివేదికల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు కలిగి ఉండటంతో పాటు, ఆహార భద్రత, పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి సూచించారు.ఈ కార్యక్రమం నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివశంకర్ రెడ్డి, షాంపిల్ టెకర్ రమేష్ ఉన్నారు.











# పల్లె దావకాన పనులు పరిశీలించిన ఎంపీడీవో

**నూతనకల్.. సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని తళ్ళసింగారం గ్రామంలో జరుగుతున్న పల్లె దావకాన వివో బిల్లింగ్ ల పనులను శనివారం ఎంపీడీవో సునీత సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బక్క హేమల తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ ఆయా శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఘనంగా వీరనారి జయంతి వేడుకలు

## - రూ. 5 లక్షలతో రజక సంఘం ప్రహరీకి శంకుస్థాపన

## - సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సాయుధ పోరాటంలో అణచివేతలపై గళమెత్తిన వీరనారి చాకలి ఐలమ్మ ఆత్మగౌరవ స్ఫూర్తి నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని స్వాములవారి లింగోటం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ అన్నారు. శనివారం స్వాములవారి లింగోటం గ్రామంలో ఐలమ్మ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి, అనంతరం గ్రామంలోని ఆమె కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నాటి నిరంకుశ పాలనపై తిరగబడి హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలోని శ్రీ మడివాల మాచిదేవుని సన్నిధి రజక సంఘం వద్ద మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేసిన రూ. 5 లక్షల నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు



సర్పంచ్ శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధికి, రజక సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్, రజక సంఘం అధ్యక్షుడు బాతరాజు వెంకటేష్, బోడిగే



ఆనంద్, వార్డు సభ్యులు, రజక సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం..

## - నల్లగొండ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా కర్నాటి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నిక..

**నల్గొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గా కర్నాటి రాజేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గా ఎన్నికైన కర్నాటి రాజేష్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1,



రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. నా నియామకానికి సహకారం అందించిన జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్నకి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లారీ రిజిస్ట్రేషన్ పేపర్స్ మిస్సింగ్

**పాలకవీడు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం పరిధిలోని కోమటికుంట గ్రామస్తుడైన వడిత్యావెంకన్న తండ్రి వసురాం అను వ్యక్తిసెప్టెంబర్ 25 న సూర్యాపేట నుండి కోమటికుంటకు బైక్ పై వెళుతున్న సందర్భంలో మార్గమధ్యంలో తనతో పాటుగా తీసుకెళుతున్న హెవీ మోటార్ వెహికల్ (గూడ్స్ క్యారేజ్ ) లారీ యొక్క (ఆర్ సి )రిజిస్ట్రేషన్ ఒరిజినల్ పేపర్స్ ఎక్కడో పోవటం జరిగింది.ఎవరికైనా దొరికితే6303470108 ఈ నంబర్ కి తెలియజేయగలరు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

## భూమి కోసం.. సమానత్వం కోసం వీరవనిత అలుపెరుగని పోరాటం..

### – జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్







**నల్గొండ సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి):**

భూమి కోసం, సమానత్వం కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి, పోరాట పటిమ భావితరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదల భూమి కోసం, హక్కుల కోసం అప్పటి దేశ్‌ముఖ్‌లకు ఎదురొడ్డి నిలిచిన ధీరవనితగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చేరి పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేశారని గుర్తుచేశారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు, చెన్నయ్య, సత్తయ్య, సునీత, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు మురళి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, కార్యాలయ సిబ్బంది నివాళు లర్పించారు.

---

# సమాచారం తెలుసుకోవడం ప్రతి పౌరుడి హక్కు..

### పారదర్శక పాలనకు ఆర్‌టీఐ కీలకం..

### నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా వద్ది దుర్గయ్య నియామకం..

**నల్లగొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**



ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందిం చడంలో సమాచార హక్కు చట్టం-2005 కీలక పాత్ర పోషిస్తుందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా వద్ది దుర్గయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల నుంచి చట్టబద్ధంగా సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఆర్‌టీఐ ద్వారా కలుగుతుందని చంటి ముదిరాజ్ తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులో అందించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్‌టీఐ నిబంధనలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వద్ది దుర్గయ్య మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. సెక్షన్ 4(1)(బి) కింద వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్నతో పాటు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

---

# ప్రతి రైతుఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి..

## సెప్టెంబర్ 30 వరకు గ్రామాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం..

**నల్లగొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**

రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ సేవలు సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్రిస్టాక్-ఫార్మర్ రిజిస్ట్రీలో ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లాలోని గ్రామాల్లో సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, భూమికి సంబంధించిన పత్రాలు, మొబైల్ ఫోన్‌తో సంబంధిత ఏఈఓను సంప్రదించి నమోదు చేసుకోవచ్చని, సమీప మీ సేవా కేంద్రాల్లోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల భూమి, పంటలు, ఇతర వ్యవసాయ వివరాలు డిజిటల్‌గా నమోదు అవుతాయి. దీంతో పీఎం కిసాన్, ఎరువుల బుకింగ్, పంటల విక్రయాలు, పంట రుణాలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇది కీలకంగా ఉపయోగపడుతుంది. అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

---

# అందరి సహకారంతో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం..

### – జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు..

**నల్గొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**





జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సవ్యంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పలువురు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన కమిటీ సభ్యులను కలెక్టర్, ఎస్పీ అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, అధికారులు ఇచ్చిన సూచనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సహకరించడం అభినందనీయమన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా, ప్రశాంతంగా ముగియడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన వారు.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ ప్రజలు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. నిమజ్జన కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఆర్వో దశరథ్, అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సహకరిస్తా...!

## వెంకటాద్రిపాలెం మదర్సా ను సందర్శించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడమండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఉన్న మదర్స మదీనా తుల్ ఉలూమ్ ను శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సందర్శించారు.ఈ సందర్భంగా మదర్సాలోని మత పెద్దలు,







నిర్వాహకులు మరియు విద్యార్థులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు.విద్యార్థుల విద్యాభ్యాసం, మదర్సాలో అందుతున్న విద్యా సౌకర్యాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులుక్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**నూతనకల్.. సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు.. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గలమెత్తిన నిప్పు కనిక ఐలమ్మ అని ఆమె త్యాగలను గుర్తు చేసుకున్నారు.. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాగం సుధాకర్ రెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, జహంగీర్, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, నకిరేకంటి వెంకన్న, సామ ఉపేందర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, వీరబోయిన వెంకన్న, ఉపేందర్ దేవలింగం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి





**నిడమనూరు, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** విద్యుత్ షాక్ కు గురై యువకుడు నల్లగంతుల నాగరాజు (27)మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటిపల్లి గ్రామానికి చెందిన నల్లగంతుల నాగరాజు (27) రోజూవారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రస్తుతం నల్లగొండ పట్టణంలో నివాసముంటున్న నాగరాజు, ప్రతిరోజూ పనుల నిమిత్తం తన స్వగ్రామమైన గుంటిపల్లికి వచ్చి కూలీ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేవాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం 9 గంటల కూడా పని కోసం గ్రామానికి వచ్చి గుంటిపల్లి పరిధిలోని జవ్వాజి రాంచంద్రు రైతు పొలంలో పురుగుమందు పిచికారీ చేసేందుకు నాగరాజు వెళ్లాడు.



అయితే, ఆ పొలంలో అప్పటికే ప్రమాదకరమైన 11 కేవీ విద్యుత్ వైరు తెగిపడిన విద్యుత్ తీగలను ఎవరు గమనించకుండా...పోలంలో నాగరాజు మందు పిచికారీ చేస్తున్న క్రమంలోనే పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగను గమనించకుండా తీగపై కాలు వేశాడు.దీంతో ఒక్కసారిగా తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని నాగరాజుమృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

### -విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణంగా చేతికి అందివచ్చిన నల్లగంతుల నాగరాజు యువకుడు విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి బలైపోయాడని స్థానికులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగల రూపంలో మృత్యువు పొంచి ఉండి నాగరాజు ప్రాణాలను బలిగొనడం గుంటిపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 27 సెప్టెంబర్ 2026

# నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి..

## టి యు డబ్ల్యూ జె (ఐ జె యు ) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి.

**నల్గొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**

అక్షర కలం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) (టి యు డబ్ల్యూ జె,ఐ జె యు ) చండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ కార్డుల, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డుల, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) కానీ కొనియాడారు. మరియు దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు..

**ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం..**

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ జె యు ) పిలుపు మేరకు,నల్లగొండ జిల్లాలో అక్టోబర్ 2, తేదీ అన్ని మండల కేంద్రంలో ప్రతి పత్రాలు మరియు ఆందోళనను విజయవంతం చేయాలని, మరియు మూడవ తారీకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో మీడియా అకాడమీ మరియు టి యు డబ్ల్యూజే ( ఐజేయు) నల్లగొండ జిల్లా సమిష్టిగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెంట్, సోషల్ మీడియా పై నిర్వహించే అవగాహన సదస్సుకు జర్నలిస్టులు మిత్రులు అందరూ హాజరై జర్నలిస్టు వృత్తిలో నైపుణ్యత సాధించాలని వారు కోరారు. చండూరు మండలం నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు కమిటీ మండల అధ్యక్షులుగా కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వారికి శాలువాలతో, సత్కరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు, ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరఫున ఐక్యంగాపనిచేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అన్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి



పిట్టల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాటల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎజాస్, నటవ కృష్ణారావునల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ, మాదగోని శ్రీనివాస్, బొల్లం పరమేష్,గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్,సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి, అబ్బరబోయిన రవి పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారులకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని ఇవ్వాలి...

**నిడమనూరు,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని మాత్రమే చిన్నారులకు అందించాలని ఎంపిడిఓ ఇమామ్, అన్నారు.శనివారం మండలంలో నిడమనూరు సెక్టార్ పరిధిలోని వెంగన్నగూడెం అంగన్వాడీ సెంటర్ లో , ముకుందా పురం సెక్టార్ పరిధిలోని వెంకటాపురం అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా నిడమనూరు ఎంపిడిఓ ఇమామ్ మాట్లాడుతూ పిల్లలకు అనుబంధ ఆహారం మొదలు పెట్టగానే చిరుధాన్యాలతో ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలని సూచించారు. పిల్లలకు జంక్ ఫుడ్ కురుకురే లు , చిప్స్, పానీ పురి, పిజ్జాలు, కేకులు బర్గర్లు, శీతల పానీయాలు అలవాటు చేయకూడదన్నారు.గుగ్గిలు, మొలకలు, పల్లి పట్టీలు, ఇంట్లో తయారుచేసిన ఏ ఇతర పదార్థాల నైనా ఇవ్వచ్చు... పాఠశాల వెళ్లే పిల్లలకు, స్నాక్స్ కు బిస్కెట్లు, చాక్లెట్లు,కురుకురేలు ఇకపై ఇలాంటివి పంపవద్దని సూచించారు.చిన్నపిల్లలకు భోజనం తినిపించేటప్పుడు సెల్ ఫోన్స్, టీవీలు చూస్తూ భోజనం పెట్టరాదని చెప్పడం జరిగింది.పోషణ లోపం ఊరిలో కనిపించకూడదని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు సైదా బేగం,ఫరీదా బేగం, సర్పంచ్లు నాగమణి ,సింగం రామలింగయ్య,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు. మంగమ్మ ,కార్యదర్శి నాగు నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ రుద్రమదేవి ,అంగన్ వాడి టీచర్లు విమల, మనోహర, రాజేశ్వరి, అలివేలు, ఝాన్సీ, పద్మ, మహేశ్వరీ,సైదమ్మ,ఆయా జయమ్మ గర్భిణీ, బాలింతలు, తల్లులు, గ్రామస్థులు ,పిల్లలు ,తదితరులు,పాల్గొన్నారు.





# రైతు కూలీలు ఏకం కావాలి..

### - మండలంలో ట్రాక్టర్ల ర్యాలీ..- ఖమ్మం సభలను జయప్రదం చేయాలి..

### - ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య..

**నూతనకల్. సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐకే ఎంఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు..ఈ మేరకు మండల కేంద్రంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా గంట నాగన్న మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతులు కూలీలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.. ఎన్నికలకు ముందు రైతులకు 12000 ఇస్తామని, వ్యవసాయ రంగాన్ని రక్షిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని దారదత్తం చేస్తూ నూతన వ్యవసాయ రంగ చట్టాలతో పల్లెలో నివసించే రైతులను దివాలా తీపిస్తున్నారని దుయ్యబట్టారు.. నూతన యూరియా, పొటాష్ యాప్ లను తీసుకొచ్చి రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.. సరైన సమయానికి ఎరువులు అందకపోవడం వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.. మరోపక్క వర్షాలు రాక వ్యవసాయం మొత్తం బీడు పడటంతో కౌలు రైతుల పరిస్థితి అయోమయ స్థితిలో పడిపోయిందని అన్నారు.. ఈ దేశ రైతాంగ సమస్యల గురించి భవిష్యత్తు కార్యక్రమం గురించి చర్చించడం కోసం దేశవ్యాప్తంగా జరిగే మహాసభలను రైతులు కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు నాగన్న.. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, ఐఎఫ్ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్ యాదవ్, మందడి భూపాల్ రెడ్డి,






గడ్డం జానయ్య, శ్రీను, రాము, కూసు ఉప్పలయ్య, బోలగని రమేష్, బిక్కి రవి, జాటంగి సతీష్, సత్తయ్య, లింగయ, రాజు, మహేష్, గణేష్, కూసు వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

# జనవాసాల మధ్య అక్రమ డీజిల్ నిల్వలు

# 2,700 లీటర్ల డీజిల్ స్వాధీనం.. ముగ్గురిపై కేసులు








**నల్లగొండ, సెప్టెంబరు 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జనవాసాల మధ్య అక్రమంగా డీజిల్‌ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం ఆటిపాముల గ్రామంలో శనివారం నిర్వహించిన ఈ దాడుల్లో భారీగా అక్రమంగా నిల్వ చేసిన డీజిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఆటిపాముల గ్రామంలోని కొంతమంది వ్యాపారులు ఎన్‌హెచ్-65పై రాకపోకలు సాగించే లారీ డ్రైవర్ల నుంచి డీజిల్‌ను కొనుగోలు చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్లలో, వ్యాపార సముదాయాల్లో నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగారు. అధికారులు గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా ఓ హోటల్‌తో పాటు ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 2,700 లీటర్ల డీజిల్ గుర్తించారు. దీంతో డీజిల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. జనవాసాల మధ్య భారీగా మండే ఇంధనాన్ని నిల్వ ఉంచడం వల్ల ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ డీజిల్ నిల్వలు, విక్రయాల వ్యవహారంలో నారాగోని సంధ్య, దొమ్మటి మంగమ్మ, నారాగోని యాదమ్మ పేర్లపై అధికారులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు అక్రమ డీజిల్ వ్యాపారులు అధికారుల తనిఖీల విషయం తెలుసుకుని తమ ఇళ్లకు తాళాలు వేసి పరారీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వారి కోసం కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా డీజిల్ నిల్వ చేసి విక్రయించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు జనవాసాల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి అక్రమ నిల్వలు, విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో కట్టంగూర్ పోలీసు సిబ్బందితో పాటు నల్గొండ డీటీసీ అధికారులు పాల్గొని అక్రమంగా నిల్వ చేసిన డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.


# ఐకాన్ ఆస్పత్రికి రూ.5 లక్షల జరిమానా...

## 191 మరణాల కుటుంబాల సంగతేంటి? ఐకాన్ ఆసుపత్రిపై చర్యలు సరే..

## ఐకాన్ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేది ఎవరు?

**నల్లగొండ సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):**

నల్లగొండ పట్టణ కేంద్రం లోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ.5 లక్షల జరిమానా విధిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఐకాన్ ఆస్పత్రిలో 2022 నుండి 2026 వరకు 191 మరణాలు సంభవించడం, నిబంధనలు పాటించకుండా ఆస్పత్రి నిర్వహించడం వంటి పలు ఆరోపణలపై డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో ఐకాన్ ఆస్పత్రి పై పలుమార్లు దాడులు నిర్వహించి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో పెద్ద ఎత్తున లోపాలు గుర్తించిన అధికారులు.. రెండుసార్లు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆస్పత్రి యాజమాన్యం ఇచ్చిన వివరణలను ఆధారంగా చేసుకొని రూ.5 లక్షల జరిమానా విధించినట్లు డాక్టర్ రాహుల్ తెలిపారు.


Health Education & Extension Officer
Dy. District Medical & Health Officer
NALGONDA.

### ఐకాన్ ఆసుపత్రిపై నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా విధించడం సరే..

అయితే ఆ ఆసుపత్రిలో మరణించిన వారి కుటుంబాలకు ఏమైనా పరిహారం లేదా సహాయం అందుతుందా? అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. జరిమానాగా విధించిన రూ.5 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాల్సిందేనా? లేక బాధిత కుటుంబాలకు ఏదైనా పరిహారం అందించే నిబంధన ఉందా? అనేది కూడా స్పష్టత రావాల్సి ఉంది. 191 మరణాలకు సంబంధించి మరణ కారణాలు, ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి రిఫర్ అయిన వారి వివరాలు, చికిత్స పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని పలువురు కోరుతున్నారు. అదే సమయంలో ఐకాన్ ఆసుపత్రికి గతంలో అనుమతులు ఎలా వచ్చాయి? ఫైర్ సేఫ్టీ, భవన, పార్కింగ్, వైద్య సిబ్బంది తదితర నిబంధనలను అధికారులు అప్పట్లో పరిశీలించారా? లోపాలు ఉంటే ఇంతకాలం ఎందుకు గుర్తించలేదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రిపై జరిమానాతో పాటు 191 మరణించిన కుటుంబాలకు న్యాయం, బాధ్యత ఎవరిది, పరిహారం ఏమైనా అందుతుందా అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

